AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 228 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 28 ఆగష్టు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, guntur, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## విమానాశ్రయాల సామర్థ్యం పెంచుతున్నాం


2

## 'కూలిన హెలికాప్టర్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి కేటాయించిందే'.. సీఎం భద్రతపై ఆందోళన


2

అమరావతి /మహారాష్ట్ర (అఖండ భూమి)
మహారాష్ట్రలోని పుణే జిల్లా పౌరీ ప్రాంతంలో శనివారం(ఆగస్టు 25) హెలికాప్టర్ కూలి ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఈ హెలికాప్టర్‌లో నలుగురు ఉండగా..అందులో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. %గూఔ% 139 అనే చాపర్ ముంబైలోని జుహు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే తాజాగా ఈ హెలికాప్టర్ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు కేటాయించిందని తేలింది. ఆయన కోసమే ముంబై నుంచి హెలికాప్టర్ హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. దీంతో సీఎం భద్రతపై ఆందోళనలు రేకెత్తుతున్నాయి. అయితే ఆ హెలికాప్టర్ 16 ఏళ్లనాటిదని, ఏవియేషన్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆ హెలికాప్టర్‌ను

# ఆంధ్రప్రదేశ్‌లోనూ హైడ్రా

## ప్రకంపనలు.. కబ్జాలపై ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి (అఖండ భూమి)
: ఏపీలో భూముల కబ్జాలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కబ్జాదారులకు కీలక పిలుపు నిచ్చింది. ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఉంటే తిరిగి ఇచ్చేయాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

అలా చేయకపోతే హైడ్రా లాంటి టీమ్‌ను ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. కబ్జాకు గురైన భూములను


2

## గురుకుల పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థత పై డిప్యూటీ సీఎం ఆరా

కాకినాడ జిల్లా ఏలేశ్వరం(అఖండ భూమి)


2

## దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

- **ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలకు మళ్లీ పునర్వైభవం రానుంది.**
- **గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురైన ఆలయాలు ఇప్పుడు మళ్లీ పునరుజ్జీవం పోసుకోనున్నాయి.**
- **సీఎం చంద్రబాబు పాలనలో ఆలయాలకు మహర్ధశ పట్టనుంది.**
- **తాజాగా దేవాదాయ శాఖపై చేపట్టిన సమీక్షలో సీఎం చంద్రబాబు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు.**

అమరావతి: (అఖండ భూమి)
ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలకు మళ్లీ పునర్వైభవం రానుంది. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురైన ఆలయాలు ఇప్పుడు మళ్లీ పునరుజ్జీవం పోసుకోనున్నాయి. సీఎం చంద్రబాబు పాలనలో ఆలయాలకు మహర్ధశ పట్టనుంది. అవును, తాజాగా దేవాదాయ శాఖపై చేపట్టిన సమీక్షలో సీఎం చంద్రబాబు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవాలయల సంరక్షణ, అభివృద్ధిపై అవసరమైన చర్యలకు పూనుకున్నారు. మంగళవారం నాడు దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంబంధిత శాఖ మంత్రి, అధికారులు ఈ సమీక్షకు హాజరవగా.. సీఎం కీలక సూచనలు చేశారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరవాలి.. అపచారాలకు చోటు ఉండకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు, అన్యమనస్థులు


2

## తిహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదల..

### ఆ ఇద్దరిని హత్తుకొని భావోద్వేగం

ఢిల్లీ


2

## ఓవైసీ ఫాతిమా కాలేజీ కూల్చివేత కు రంగం సిద్ధం

### అక్రమ నిర్మాణాలు హైడ్రా


2

## కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులకు కొనసాగుతున్న భారీ వరద


2

అమరావతి (అఖండ భూమి)
కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద వచ్చి చేరుతుంది. ముఖ్యంగా జూరాల ప్రాజెక్టుకు భారీ వరద వచ్చి చేరుతుండటంతో అప్రమత్తమైన అధికారులు 33 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద పెరిగిపోయింది. ఇన్ ఫ్లో 1,67,655 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 68,998 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 884 అడుగులు ఉంది. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. అయితే ఈ రోజు సాయంత్రానికి శ్రీశైలం

## 'చంద్రబాబు గారూ..' అంటూ మాజీ సీఎం జగన్ సంచలన ట్వీట్

అమరావతి (అఖండ భూమి)
రాష్ట్రంలో ప్రజారోగ్య రంగానికి కూటమి ప్రభుత్వం ఉరితాడు బిగుస్తోందని, సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తోందని మాజీ సీఎం జగన్ మండిపడ్డారు.

ప్రభుత్వ ఆస్పతులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల సహా సిబ్బంది నియామకాల్ని ఆపడంతో జీరో వేకెన్సీ పాలసీకి గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్య శ్రీని నీరుగారుస్తున్నారని, తద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకు వస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది కొత్తగా ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దీనికి ఇంకో సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది ఆ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకాకపోవడం కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని

2

## సచివాలయంలో పోస్టుల సంఖ్య తగ్గింపు...

### పలు శాఖల ఖాళీల్లో నియమకాలు షూరు

విశాఖపట్నం:(అఖండ భూమి)
గ్రామ, వార్డు సచివాలయాల్లో సరైన పని లేకుండా ఉన్న వారిని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గుర్తించింది. ఒక్కో సచివాలయంలో 11 మంది ఉద్యోగులు ఉన్నారు.

వీరిలో కొందరికి పనులు లేవని, అటువంటి వారిని మండల స్థాయి, డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో నియమిస్తే సరిపోతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ముందుగా గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇలా 660 మందిని ఏఈలుగా తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ

2

# ఆంధ్రప్రదేశ్‌లోనూ హైడ్రా

రికవరి చేసుకుంటామని ప్రకటన చేశారు. ప్రభుత్వ భూములను ఎవరైన కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల భూములు కబ్జా అయ్యాయని ప్రభుత్వానికి ప్రతినిత్యం ఫిర్యాదు అందుతున్నాయని, వాటన్నింటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాగా తెలంగాణలో హైడ్రా ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం భూముల కబ్జాలపై సీఎం రేవంత్ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారి రంగనాథ్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో చెరువులకు సంబంధించిన భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుల్ డోజర్లతో అధికారులు కూల్చివేస్తున్నారు. ఈ కూల్చివేతలో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను ఎప్పుడు కూల్చుతారోనని ఆందోళ చేస్తున్నారు. అయితే ఇలాంటి చర్యలను ఏపీలోనూ తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో చాలా చోట్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వాటన్నింటిని రికవరీ చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో కలకలం రేపుతున్నాయి.

# దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

రాకూడదన్నారు. భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం ఎండో, ఫారెస్ట్, టూరిజం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అలాగే.. దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పించాలన్నారు.

వారికి గుడ్ న్యూస్..

ఈ సమీక్షలో మరో కీలక ప్రకటన కూడా చేశారు సీఎం చంద్రబాబు. ఆలయాల్లో అర్చకుల వేతనం పెంచుతూ నిర్ణయించారు. రూ. 10 వేలు వేతనం వచ్చే అర్చకులకు ఇక నుంచి రూ. 15 వేలు వేతనం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే.. దూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేలను రూ. 10 వేలకు పెంచారు. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ. 3 వేలు బృతి ప్రకటించారు. నాయీ బ్రాహ్మణకులకు కనీస వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. ఇక సీజీఎఫ్ కింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా జరిగే పనుల్లో ప్రారంభం కాని పనులు నిలిపివేయాలని ఆదేశించారు. దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీలను ఏర్పాటు చేయాలని, పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే, సింహాచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

# ఓవైసీ ఫాతిమా కాలేజీ కూల్చివేత కు రంగం సిద్ధం

హైదరాబాద్

చెరువులు కుంటలు పరిరక్షణే ధ్యేయంగా ఏవీ రంగానాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థ ఝూలు విధిలిస్తోంది. హైదరాబాద్ పరిధిలో చెరువులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై ఉక్కుపాదం మోపుతోంది. చెరువులపై నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తుంది. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో హైడ్రానే హాట్ టాపిక్ గా మారింది. దీనిపై రేవంత్ రెడ్డి కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టినది ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని తెగేసి చెప్పారు. దీంతో హైడ్రాకు మరింత ఊపు నిచ్చినట్టు అయ్యింది. చెరువులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి వరుసగా నోటీసులు పంపించి కూల్చివేతలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే అక్బరుద్దీన్ ఓవైసీకి చెందిన ఫాతిమా ఉమెన్స్ కాలేజీ కూల్చివేతకు హైడ్రా అధికారులు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. చాంద్రాయన్ గుట్టలో సలకం చెరువులో 12 ఎకరాలు కబ్జా చేసి ఫాతిమా ఓవైసీ కేజీ టు పీజీ ఫ్రీ ఎడ్యూకేషన్ కాలేజీ నిర్మాణం చేపట్టినట్లు హైడ్రాకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ అంశంపై బీజేపీ నాయకులు ఓవైసీ సలకం చెరువును కబ్జా చేసి అక్రమంగా కాలేజీ నిర్మాణం చేపట్టారని, హైడ్రా అదికారులు చర్యలు చేపట్టి ఫాతిమా కాలేజీని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు ఇప్పటికే కాలేజీ యాజమాన్యానికి నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే హైడ్రా అధికారులు ఇవాళ సలకం చెరువు ఏరియాను పరిశీలించినట్లు తెలుస్తోంది. దీంతో రేపో మాపో సలకం చెరువును కూడా కూల్చివేయనున్నట్లు ప్రచారం ఊపందుకుంది. సోషల్ మీడియాలో సలకం చెరువుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలతో పాటు ఫాతిమా కాలేజీ భవనాల వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఎంఐఎం పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. దీంతో ఓవైసీకి చెందిన ఫాతిమా కాలేజీపై హైడ్రా అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

# విమానాశ్రయాల సామర్థ్యం పెంచుతున్నాం

శ్రీకాకుళం,**(అఖండ భూమి)**

ఆంధ్రప్రదేశ్‌లో 7 కొత్త ఎయిర్‌పోర్ట్‌ల ఏర్పాటుకు సర్వే నిర్వహించబోతున్నట్లు కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం, అన్నవరం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, కుప్పం, ఒంగోలు-నెల్లూరు, అనంతపురం ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు.. ఏపీలో త్వరలోనే సీ-ప్లేన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని ప్రకటించారు. మొట్టమొదటి సీ ప్లేన్ డెమో..

ప్రకాశం బ్యారేజీ నుంచి శ్రీశైలం వరకు నిర్వహిస్తామని అన్నారు. ఏపీలో విమానాశ్రయాల సామర్థ్యం పెంచుతున్నట్లు వెల్లడించారు. అంతకుముందు వైసీపీ ప్రభుత్వంపై రామ్మోహన్ నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. ఏపీ ప్రజల తీర్పును వైసీపీ వక్రీకరిస్తోందని అన్నారు. 11 సీట్లకే ప్రజలు పరిమితం చేసినా వారిలో ఇంకా మార్పు రావడం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక.. దేశ వ్యాప్తంగా ఏపీకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందని అన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థత పై డిప్యూటీ సీఎం ఆరా

:కాకినాడ జిల్లా ఏలేశ్వరం లోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. సోమవారం ఉదయం నుంచి కడుపు నొప్పి, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరం ఆసుపత్రికి స్పెషలిస్టులను పంపించాలన్నారు. గురుకులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, అక్కడి తాగు నీరు పరీక్షలు చేయించాలని ఆదేశించారు.

# సచివాలయంలో పోస్టుల సంఖ్య తగ్గింపు...

ఇంజనీర్-ఇన్-చీఫ్‌కు ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. మిగతా శాఖల్లోనూ ఇదే విధంగా సర్దుబాటు చేసి, పని లేకుండా ఉన్న గ్రామ సచివాలయ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,34,000 మంది సిబ్బందికి గాను ప్రస్తుతం 1,26,000 మంది ఉన్నారు. ఇరిగేషన్‌తో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి పథకం విభాగాల్లో ఏఈల కొరత ఉంది. ఆయా మండలాల్లో ఈ ఉద్యోగాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో భర్తీ చేయడం ద్వారా సిబ్బంది కొరతను అధిగమించాలని ప్రభుత్వం భావించింది. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో లోపాలపై ఢిల్లీకి చెందిన 'సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్' సంస్థ జగన్ ప్రభుత్వ హయాంలోనే అధ్యయనం చేసింది. దీనిని సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించింది. అయితే దాని నివేదిక అప్పటి ప్రభుత్వ పెద్దల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందనే ఉద్దేశంతో అధికారులు బహిర్గతం చేయడానికి సాహసించలేదు.

గ్రామ, వార్డు సచివాలయాల్లో చెప్పుకోదగిన రీతిలో సేవలు అందడం లేదు. పనిభారం పెద్దగా లేదని 'రీసెర్చ్' సంస్థ అధ్యయన నివేదిక పేర్కొంది. 2022 నవంబర్ నుంచి 2023 మే నెల మధ్య 37 శాతం గ్రామ సచివాలయాలు, 39.3 వార్డు సచివాలయాలు నెలకు కేవలం 5 శాతం లోపే సేవలు అందించాయి. గ్రామ సచివాలయాల్లో క్షేత్రస్థాయి పనులు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పట్టణాల్లో చాలా తక్కువ. గ్రామ సచివాలయాలు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పని చేయాలి. కొన్ని సెమీఅర్బన్ ప్రాంతాలను గ్రామీణ ప్రాంతాలుగా, ఇతర ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా పంచుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని కొందరు ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

సెమీ అర్బన్ ప్రాంతాలన్నీ గ్రామీణ, పట్టణ అవసరాలను కలిగి ఉంటాయి. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టణ స్థాయి మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. గ్రామ సచివాలయాల్లో ప్రత్యేకంగా జీవనోపాధి అంశాలు, వ్యవసాయం, పశుసంవర్ధకం, తదితర మానవ వనరులున్నాయి. కానీ వార్డు సచివాలయాల్లో లేవు. ఎనర్జీ కార్యదర్శులు రెండు సచివాలయాల్లోనూ ఉన్నారు. భద్రత దృష్ట్యా విద్యుత్ శాఖ ఉద్యోగులతో కలిసి టీమ్ వర్క్ చేస్తున్నారు. ఇక గ్రామ సచివాలయాలు గ్రామ పంచాయతీలకు సమాంతర వ్యవస్థలుగా మారాయి. గ్రామ పంచాయతీకి ఎటువంటి సంబంధం లేదనే రీతిలో ఉన్నాయి. నిజానికి సర్పంచ్ ఈ సచివాలయాలకు హెడ్‌గా ఉంటే వారి పనితీరులో మెరుగుదల కనిపిస్తుంది. అలా కాకుండా వారి ఇష్టానుసారం వ్యవహరించడం కూడా పనులు లేకుండా పోవడానికి కారణం. స్థానికంగా ప్రజల అవసరాలను పరిష్కరించడం కన్నా ఆయా శాఖలు, మున్సిపల్ శాఖకు వారు జవాబుదారీగా ఉండాల్సి వస్తోంది. దీంతో గ్రామ, వార్డు సచివాలయాలు సామాజిక లక్ష్యాలను సాధించే శాఖలుగా కాకుండా పలు శాఖలకు అవుట్ పోస్టులుగా ఉన్నాయి. ఏఎన్ఎం, రెవెన్యూ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు గతంలోనూ ఉన్నారు. సచివాలయాల ఏర్పాటుతో వారి సంఖ్య పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సంఖ్య భారీగా పెరిగింది. వార్డు సచివాలయాల్లో రెవెన్యూ అసిస్టెంట్లకు పెద్దగా పనిలేదు. శానిటేషన్ కార్యదర్శులు పదే పదే పలు కార్యక్రమాలు తిరిగి చేపడుతున్నారు.

కొంత మంది టౌన్‌ప్లానింగ్-రెగ్యులేటరీ కార్యదర్శులకు పని పరిమితంగానే ఉంది. కొంత మంది కార్యదర్శులకు విస్తృతమైన బాధ్యతలు పెట్టగా.. కొంత మందిని కొన్ని పథకాలకే పరిమితం చేశారు. ఉదాహరణకు సంకేమ, ఎడ్యుకేషన్ కార్యదర్శికి చేతినిండా పని ఉంటుంది. శాఖాపరమైన నిబంధనల ప్రకారం ప్రాక్టికల్‌గా కొన్ని పరిమితమైన విధులు మాత్రమే వారు చేపడుతున్నారు. సచివాలయాల కార్యదర్శులు సామాజిక చైతన్యం కల్పించడంలో కీలక భూమిక పోషించడం లేదు. వారికి నిర్ణయాత్మక అధికారాలు లేకపోవడంతో పౌరుల అవసరాలకు సంబంధించి తక్షణమే స్పందించలేని పరిస్థితి నెలకొంది. వార్డు సచివాలయాల్లో పనిచేసే రెవెన్యూ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్-రెగ్యులేషన్, శానిటేషన్ కార్యదర్శులను తగ్గించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో సిబ్బందిని పెంచాలని, విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక అవసరాలకు అనుగుణంగా కార్యదర్శుల పాత్ర ఉండాలని గతంలో సర్వే చేసిన సంస్థ సూచించింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న కొత్త ప్రభుత్వం ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించి ఎవరెవరిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలపాలని కోరింది.

# 'కూలిన హెలికాప్టర్ -సీఎం భద్రతపై ఆందోళన

కొనసాగించడంపై పలవురు విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో జెడ్‌ప్లస్ కేటగిరి రక్షణ ఉన్న సీఎం చంద్రబాబు భద్రత విషయంలో అధికారుల నిర్లక్ష్యం విస్పష్టంగా బయటపడింది. వాస్తవానికి ముఖ్యమంత్రి ప్రయాణించే వాహనాలు, కాన్వాయ్ నుంచి హెలికాప్టర్ వరకు ప్రతిదీ పరిశీలించి, సురక్షితమని నిర్ధారించుకున్న తర్వాతే వినియోగిస్తారు. కానీ చంద్రబాబుకు కేటాయించిన హెలికాప్టర్ విషయంలో ఉన్నతాధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే ఆ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ సీఎం చంద్రబాబు ప్రయాణించే రెగ్యులర్ హెలికాప్టర్ కానప్పటీకి..స్టాండ్‌బై కోసం తెచ్చిన హెలికాప్టర్ కూలిపోవడంతో ఏవియేషన్ అధికారుల భద్రత చర్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే హెలికాప్టర్ సామర్థ్యం, పనితీరు అంచనా వేయడంలో అధికారులకు నైపుణ్యం లేకపోవడంతో పాటు నిబంధనలు పాటించకపోవడమే కారణం అంటున్నారు. సరైన హెలికాప్టర్‌ను ఎంపిక చేసుకోవడంలో విఫలమయ్యారని చెబుతున్నారు. వాస్తవానికి 10 ఏళ్ల కంటే ఎక్కువ సర్వీసు ఉన్న హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోరాదన్న నిబంధనలను పాటించలేదని విమర్శిస్తున్నారు.

# కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులకు కొనసాగుతున్న భారీ వరద

జలాశయానికి మరింత వరద పెరిగితే గేట్లు ఎత్తే అవకాశం ఉంది. అలాగే శ్రీశైలం నుంచి వస్తున్న వరద, సాగర్ అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షం కారణంగా జలాశయం పూర్తిస్థాయిలో నిండిపోయింది. దీంతో అప్రమత్తమైన అధికారులు రెండు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# తిహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదల..

ఢిల్లీలోని తిహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విడుదల అయ్యారు. మంగళవారం రాత్రి జైలు నుంచి బయటకు రాగానే.. స్వాగతం పలకడానికి సిద్ధంగా భర్త, కుమారుడిని చూసి భావోద్వేగానికి లోనయ్యారు.

వారిద్దరిని హత్తుకున్నారు. మరోవైపు తిహార్ జైలు వద్ద బాణాసంచా పేల్చి బీఆర్ఎస్ శ్రేణులు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. ఈ సందర్భంగా కవిత అక్కడే మీడియాతో మాట్లాడారు. 'ఇప్పటికే నేను మొండిదాన్ని.. అనవసరంగా నన్ను జగమొండిగా మార్చారు. నేను కేసీఆర్ బిడ్డను. తప్పు చేసే ప్రసక్తే లేదు. 18 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో ఎత్తు పల్లాలు చూశాను. నన్ను ఇబ్బంది పెట్టిన అందరూ తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. నన్ను, నా కుటుంబాన్ని వేధించిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తా. నేను భయపడే రకం కాదు.. పోరాడే మనిషిని. ఇక నుంచి తగ్గేదే లేదు. ఇంకా గట్టిగా పనిచేస్తా. ఇలాంటి కష్ట సమయంలో నాకు, మా కుటుంబానికి, పార్టీకి అండగా నిలిచిన అందరికీ ధన్యావాదాలు' అని ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు ఐదున్నర నెలల తర్వాత కవితకు ఉపశమనం లభించింది. సుప్రీంకోర్టు బెయిల్ ఉత్తర్వులతో ఆమె తిహార్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఢిల్లీలో మీడియాతో బుధవారం మాట్లాడిన అనంతరం మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్‌కు ప్రయాణం కానున్నారు. ఆమెకు బెయిల్ లభించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం వ్యక్తమైంది.

# 'చంద్రబాబు గారూ..' అంటూ మాజీ సీఎం జగన్ సంచలన ట్వీట్

కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని జగన్ విమర్శించారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ప్రజారోగ్య రంగాన్ని పటిష్టం చేయడం కోసం చాలా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చామని జగన్ గుర్తు చేశారు. విలేజ్-వార్డు క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, మండలానికి 2 పీహెచ్‌సీలు, 108,104 సర్వీసులు గణనీయంగా పెంపు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3,257 చికిత్సలు, చికిత్స కాలంలో కోలుకునేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్య ఆసరా, ప్రతి ఇంటిని జల్లెడపడుతూ ఆరోగ్య సురక్ష లాంటి కార్యక్రమాలు ఎప్పుడూ లేని విధంగా చేపట్టామన్నారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు, కొత్త మెడికల్ కాలేజీలకోసం రూ.16,880 కోట్లతో పనులు చేపట్టామని, ఇవన్నీ చివరిదశకు వచ్చాయని, ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ చొప్పున 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని రూ.8,480 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టామని జగన్ పేర్కొన్నారు.

# చింతపల్లిలో 31న జిల్లా సిపిఐ పార్టీ సర్వసభ్య సమావేశం

### అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ అధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



ఈ నెల 31న చింతపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పోట్టిక సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం ప్రజా సమస్యలపై పోరాటాం అంశాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జాయింట్ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి హాజరవుతున్నారని ఆయన అన్నారు ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లాలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సత్యనారాయణ తెలియజేశారు

# "హెచ్.ఐ.వి . పట్ల అవగాహన "

ఎస్ రాయవరం**(అఖండ భూమి)**



మండలంలో బంగారమ్మ పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో"మీకు తెలుసా మంగళవారం న ఈ కార్యక్రమంలోలింక్ వర్క్ ర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగాసంక్రమించే అంటువ్యాధుల గురించిసమాచారాన్ని అందించేందుకు,ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లోమీకు తెలుసా"
జిల్లా స్థాయిఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్
కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది.జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభా లో హెచ్ ఐవి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన
కలిగించి తద్వారాఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలానేకో ఆదేశాలకనుగుణంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం మండలం బంగారమ్మ పాలెం గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. వాసంతి మరియు హెల్త్ స్టాఫ్ సి. హెచ్. ఓ. డి. మరియు ఏ ఎన్. ఎం. మరియు ఆశ వర్కర్స్ గ్రామ సచివాల సిబ్బంది గ్రామస్తులు యూత్ , జోనల్ సూపర్వైజర్ డి రమణ లింక్ వర్కర్స్ షేక్.నసీమా ఎస్. భవాని ఎం. లక్ష్మి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# ప్రవేట్ పాఠశాలల యూనియన్ నూతన అధ్యక్షులుగా చెన్నారెడ్డి ఎన్నిక

ఎర్రగొండపాలెం **(అఖండ భూమి)**



ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రవేట్ పారశాలల యూనియన్ నూతన అధ్యక్షులుగా సిద్దార్థ హైస్కూలు (కుంట) కరస్పాండెంట్ యం. చెన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు నియజకవర్గ ప్రవేట్ పాఠశాలల గౌరవ అధ్యక్షులు.సాలిగ్రామ్ ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం సమావేశం ఎర్రగొండపాలెం లోని స్థానిక ఉదయ్ పబ్లిక్ స్కూల్ నందు జరిగింది కార్యక్రమంలో ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం,పుల్లలచెర్వు,దోర్నాల,పెద్దారవీడు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.. ఈ సమావేశానికి సాలిగ్రామ్ అధ్యక్షత వహించారు.. సమావేశంలో పాఠశాలల సమస్యలు గురించి చర్చించడం జరిగింది..
అనంతరం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రవేట్ పాఠశాలల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా యం. చెన్నారెడ్డి (సిద్దార్థ స్కూల్ కుంట)ఉపాధ్యక్షరాలుగా యం. పద్మజ (నలంద స్కూల్ ఎర్రగొండపాలెం) కార్యదర్శిగా యం. మల్లికార్జున (హర్ష స్కూల్,దోర్నాల)సహాయ కార్యదర్శి గా యు.రమణయ్య (రవీంద్ర స్కూల్) దోర్నాల)కోశాధికారిగా ఏ.వెంకటేశ్వర రెడ్డి గౌతమ్ బుద్ధ స్కూల్ చందవరం ) ఆలాగే కార్యవర్గ సభ్యులు గా కె.హనుమంతరావు, డి.శ్యామల.పి.నాగేశ్వరరావు, యన్. సంజీవరెడ్డి,ని ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని,అందరం కలిసి సమన్వయం తో పనిచేద్దామని,తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలియజేసారు.. కార్యక్రమంలో నియజకవర్గ ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం ,ఉపాధ్యాయులు హాజరై నూతన కార్యవర్గాన్ని కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఏ ఓ కు వినతి

బెల్లంపల్లి **(అఖండ భూమి)**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం,ఏ,ఓ,రాజేశ్వర్ కు మెమోరాడం ఇవ్వడం జరిగినది.రైతుల రుణమాఫీపై రైతులకు సందిగ్ధత తొలగించి ఎలాంటి షరతులు లేకుండా రైతులకు 2,లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగినది.
ఎలాంటి షరతులు లేకుండా 2, లక్షల రుణమాఫీ చేయాలి, రేషన్ కార్డులు పట్టాదారి పాసుపుస్తకం షాకుతో అనేకమంది రైతుల కు రుణమాఫీ జరగలేదని చనిపోయిన రైతుల కు కూడా రుణమాఫీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్ సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, మేకల రాజేశం రైతు సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు,
మేదరి దేవవరం వ్యవసాయ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, ఆకుల రాజన్న,లింగంపల్లి భానుచందర్,రేగుంట చంద్రయ్య,మేకపల్లి ధర్మయ్య, మోస రాజన్న,అజయ్, తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన అనమాల యాకయ్యను సన్మానించిన జిల్లా కలెక్టర్.



సూర్యాపేట,**(అఖండ భూమి)**

రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులను పొందిన సూర్యాపేట జిల్లా సాక్షి స్టాఫ్ ఫోటో గ్రాఫర్ అనమాల యాకయ్య ను జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాక్షి ఫోటోగ్రాఫర్ ఎంతో ఇష్టంగా తను చేసే వృత్తిలో తన నైపుణ్యాన్ని గుర్తించేలా ఫోటోలు తీసి రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులు పొందడం సంతోషించతగ్గ విషయం అన్నారు.మరొన్నో మంచి మంచి ఛాయ చిత్రాలను తీస్తూ ప్రతిభను కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో మరెన్నో అవార్డులను పొందాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజల్లో చేరవేసేందుకు ముందు వరుసలో ఉండాలన్నారు. జిల్లాలో ఉండే ప్రజల సమస్యలను ప్రభుత్వా అధికారులకు ప్రజలకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (హెచ్ - 143) జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గుప్తా, చంద్రశేఖర్, ఎడ్వర్డ్, జహంగీర్, శ్యాంసుందర్ రెడ్డి,శిగ సురేష్ గౌడ్, ఫణి%శీ%ద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణమాఫీ వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు

## నమోదు కానీ రైతులు అందుబాటులో ఉండాలి

సూర్యాపేట,**(అఖండ భూమి)**

పంట రుణమాఫీ సంబంధించి రేషన్ కార్డు లేనివారి నుండి వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి రైతుల యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి రుణమాఫీ రైతు భరోసా యాప్ నందు వారి యొక్క వివరాలను పొందుపరుస్తారని వ్యవసాయ శాఖ ఎడి శ్రీధర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులు షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో గ్రామంలో సంబంధిత కుటుంబ సభ్యులు అందారు అందుబాటులో ఉండాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు మరియు కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారికి అందజేయాలని సూచించారు. పంట రుణం తీసుకున్న రైతు కుటుంబంలోని సభ్యులందరూ విడుదల చేసిన షెడ్యూల్ రోజు గ్రామంలో అందుబాటులో ఉ ండాలన్నారు.
వ్యవసాయ అధికారి ఆ కుటుంబ సభ్యుల యొక్క ఫోటోను యాప్ లో పొందుపరచడం జరుగుతుంది మరియు డిక్లరేషన్ కూడా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ల 21,916 మంది రైతు కుటుంబాల యొక్క నిర్ధారణ చేయాల్సి ఉందని రైతులు సహకరించి అందరి వారి యొక్క కుటుంబాలని ఆన్లైన్ యాప్ నందు నమోదు చేసుకోవాలని ఆయన రైతులను విజ్ఞప్తి చేశారు

# చీటింగ్ కేసులో జైలు శిక్ష

బెల్లంపల్లి **(అఖండ భూమి)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2013 లో నేరస్థులు ఇద్దరు అన్నదమ్ములు ఒకరి ప్లేస్ లో మరొకరు ఇంటర్ పరీక్ష రాయగా జీ.సృజన చీఫ్ సూపరింటెండెంట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్ హెచ్ ఓ,కే.స్వామి సీఐ కేస్ నమోదు చేసి సమగ్ర విచారణ జరిపగా,ఎల్.రఘు సీఐ తదుపరి విచారణ చేసి నేరస్తులపై చార్జషీట్ వేయనైనది.కోర్టు కానిస్టేబుల్ కే.సురేష్, సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా కే.అజయ్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసక్యూటర్ పన్నెందు మంది ప్రధాన సాక్షులను బెల్లంపల్లి జే ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ జె. ముకేశ్ ముందు ప్రవేశపెట్టగా మేజిస్ట్రేట్ జె.ముకేశ్ సాక్షులని విచారించగా నిందుతుని పై ఈరోజు నేరము రుజువు కావడం తో నిందుతులు ఎంబడి మల్లేష్, ఎంబడి రాజేందర్ లకు రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని బెల్లంపల్లి 1టౌన్ ఎస్ హెచ్ ఓ ,దేవయ్య తెలిపారు...

# తల్లి మరియమ్మ పై కొడుకు గొడ్డలి తో దాడి

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు(**అఖండ భూమి**) త్రిపురాంతకం మండలం రాజుపాలెం లో దారుణం.. తల్లి మరియమ్మ పై గొడ్డలి తో దాడి చేసిన కొడుకు త్రిపురయ్య. డబ్బులు ఇవ్వలేదనే కారణం తో దాడి చేసిన కొడుకు. తీవ్రంగా గాయపడిన మరియమ్మ ను 108 వాహనం లో యర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించిన బంధువులు.



# ఘనంగా బోడపాటి శివదత్ జన్మదిన వేడుకలు...



పాయకరావుపేట(**అఖండ భూమి**)
నియోజవర్గంలో పాయకరావుపేట రఘుపతి ఫంక్షన్ హాల్ నందు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో కేక్ కట్ చేపించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అయినా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నాగేష్. మరియు బాబురావు మాస్టర్, నాలుగు మండలాల జనసేన కార్యకర్తలు నాయకులు. మరియు టిడిపి నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు ఆయనకు అభినందనలు తెలియజేసి పూలు కుచ్చులు అందజేశారు.

# 2024 లో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 6000 బహుమతి



ఎస్.రాయవరం(**అఖండ భూమి**)
మండలంలో పెద్దగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2024 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన షేక్ యాస్మిన్ కు రూ.6000, గణితంలో అత్యధిక మార్కులు సాధించిన జోషిణి దుర్గకు రూ .1116 లను రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి శ్రీ కరణం భాస్కర్ రావు బహుమతిగా అందించి,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాఠశాలకు ఈ విధంగా సహకరించడం ఎంతో అభినందనీయమని తెలియజేశారు

# మెడికల్ క్యాంప్ నిర్వహణ.....

ఎస్ రాయవరం (**అఖండ భూమి**)



పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు డాక్టర్ రాజేశ్వరి , డాక్టర్ రామ్ నాయక్ ఆదేశాల మేరకు పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్త రేవు పోలవరం గ్రామంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ లో పీ హెచ్ సి-హెల్త్ సూపర్వైజర్ ఆదినారాయణ మూర్తి మరియు టీబి సూపర్వైజర్ అభిలాష్ ఆధ్వర్యంలో టీబి మెడికల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా స్పోటమ్ టెస్టులు విజయవంతంగా చేయడం జరుగుతుంది. అలాగే హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్ దేవరాజు, షేక్ అమీర్ షాజిద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి-అన్న ప్రశాంతి, హెల్త్ సెక్రటరీ-రామయ్యమ్మ , ఆశ కార్యకర్తలు-రాజరత్నం, సత్యవతి, అప్పలనర్స, గ్రామ పౌరులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# తాండవ కాలువలో పేరుకుపోయిన కలుపును తొలగిస్తున్న రైతులు

నాతవరం (**అఖండ భూమి**)
నాతవరం మండలం గునుపూడి గ్రామంలో తాండవ రిజర్వాయర్ నుంచి వచ్చే పంట కాలువ కలుపు మొక్కలు తో పేరుకుపోయి పొలాలకు నీరు చేరుట లో అడ్డంకి గా ఏర్పడడం తో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సబ్బవరపు దేవుడు ఆధ్వర్యంలో స్థానిక రైతులు స్వచ్ఛందంగా కలుపును తొలగించారు. దీనివలన పంట పొలాలకు నీరు నేరుగా చేరుతుందని, రైతుకు ఉపయోగకరం గా ఉంటుందని పరిసర ప్రాంత పంట పొలాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పసగడుగుల నాగరాజు, పలక రామారావు, పలకా దుర్గ తదితర రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.



# పదవికి వన్నె తెస్తా

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇంఛార్జి మల్లువలస

వేపాడ (**అఖండ భూమి**)
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలి గౌరీనాయుడు నాపై నమ్మకంతో కట్టబెట్టినహ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇంఛార్జి పదవికి వన్నె తెస్తానని మల్లువలస సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రం వేపాడకు విచ్చేసిన సూర్యనారాయణ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నావంతు కృషి చేస్తానన్నారు. ప్రాంతీయ, కుల మతాలకు అతీతంగా ఎవరికీ ఏ కష్టం వచ్చినా యుద్ధ ప్రాతిపదికన స్పందించి బాధితులకు అండగా నిలుస్తానన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇంఛార్జిగా విశాఖ, అల్లూరి సీతారామరాజు,అనకాపల్లి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాగా గుర్తింపు పొందిన విజయనగరం జిల్లా ప్రజల కష్టసుఖాలను కూడా గుర్తించి ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. నిరుపేదల హక్కులను కాలరాసే ఏ ప్రభుత్వం పైనైనా ఎదురొడ్డి పోరాడి తీరుతామని హెచ్చరించారు. అప్పగించిన పనిని అంకిత భావంతో నిర్వహిస్తానని మల్లువలస సూర్యనారాయణ తెలిపారు.



# మారిక గిరిజన గ్రామంలో విద్యను బ్రతికించండి

## మారిక గిరిజన గ్రామాన్నిసందర్శించినఎంఈఓకు గిరిజనులు వినతి పత్రం

## పాఠశాలకు వెళ్ళని టీచర్ పై చర్యలకై సిపిఎం నేత చల్లా డిమాండ్

వేపాడ (**అఖండ భూమి**)
మండలంలోని కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజన గ్రామంలో విద్యను బ్రతికించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి జి.జాగదీశ్వరరావుకు మారిక గిరిజనులు వినతి పత్రం సమర్పించారు.గిరి శిఖరంపై గల మారిక గిరిజన గ్రామాన్ని ఎంఈఓతో పాటు సీపీఎం జిల్లా నాయకులు చల్లా జగన్ మంగళవారం మారిక గ్రామాన్ని సందర్శించి గిరిజనులకు అందుతున్న గుణాత్మక విద్య, పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మారిక గ్రామస్తులు ఎంఈఓతో మాట్లడుతూ ఈ పాఠశాలలో 23మంది విద్యార్దులుచదువుతుండగా,
ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నప్పటికీ కె.రమేష్ అనే ఉపాధ్యాయుడు మాత్రమే స్కూలుకు వస్తుండగా రెండవ ఉపాధ్యాయుడు సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో విద్య కుంటుపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంఈఓ జగదీశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. అలాగే సిపిఎం నాయకులు చల్లా జగన్ మాట్లడుతూ పాఠశాలకు సక్రమంగా హాజరు కాని హెచ్ఎం ఎస్ వి శ్రీకాంత్ పై చర్యలు తీసుకొని బడికి సక్రమంగా హాజరయ్యేలా చూడాలని కోరారు.



# సకల కళావల్లభులు

## రాధాకృష్ణుల వేషధారణలో జాకేరు సర్పంచ్ దంపతులు

## అందరినీ విశేషంగా ఆకట్టుకున్న వేషధారణ

వేపాడ (**అఖండ భూమి**)
మండలంలోని జాకేరు గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేసిన రాధాకృష్ణుల వేషధారణ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. నిజజీవితంలో కూడా రాధాకృష్ణుల మాదిరిగా కనిపించే ఈ జంట సకల కళావల్లభులేనని చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ దంపతులు సేవాగుణంతో అందరికీ ఇతోధికంగా సాయపడతారనడంలో సందేహం లేదు. పేదింటిలో ఎవరికైనా పెళ్లి జరిగితే వారికి తూ చ తప్పకుండా ఉచితంగా తాళిబొట్టు, పెళ్లిబట్టలు అందించడం వారికి అలవాటు. ఒక పక్క రాజకీయాలు చేస్తూ మరోపక్క వ్యాపారం చేస్తూ వచ్చిన రాబడిలో కొంత ఖర్చు చేయడం మిగిలిన సొమ్మును గ్రామంలో జరిగే పండగలు పబ్బాలు తీర్ధమహోత్సవాలకు ఖర్చు చేస్తూ ప్రజాభిమానం పొందడంలో వారికి వారే సాటని చెప్పవచ్చు.



# వేపాడలో ఘనంగా శ్రీకృష్ణాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

## ఉర్రూతలూగించిన చిన్నారుల ఉట్టి కొట్టే కార్యక్రమం

## అలరించిన రాధాకృష్ణుల వేషధారణలు

## అన్నప్రసాదాలను స్వీకరించిన వేలాది మంది భక్తులు

వేపాడ (**అఖండ భూమి**)
మండల కేంద్రం వేపాడలో శ్రీకృష్ణాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమ మంగళవారాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం నుంచి స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే రాత్రికి ఏర్పాటు చేసిన చిన్నారుల ఉట్టి కొట్టే కార్యక్రమం, రాధాకృష్ణుల వేషధారణలు , సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మంగళవారం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు శ్రీ రాధాకృష్ణులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మధ్యాహ్నం 12గంటల నుంచి ఆలయం ఆవరణలో అన్నసమారాధన ఏర్పాటు చేయగా వేపాడ, వల్లంపూడి, దబ్బిరాజుపేట, వీలుపర్తి, బక్కునాయుడుపేట, రాయుడుపేట, బానాది తదితర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు





# పెందుర్తిలో ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ కు ఘన సన్మానం

## ఎస్ కోట నియోజకవర్గక్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా ఎంపికవడం పట్ల హర్షం

వేపాడ (**అఖండ భూమి**)
మండలంలోని జాకేరు చర్చి ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ ఎస్ కోట నియోజకవర్గ క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షులుగా ఎంపికైన నేపథ్యంలో విశాఖ జిల్లా పెందుర్తిలోని లైట్ హౌస్ అసెంబ్లీ ఆఫ్ గాడ్ చర్చిలో ఘన సన్మానం చేశారు. పెందుర్తి ఫాస్టర్ ఫెలో షిప్ అధ్యక్షులు రేవ కె. కాలేబు, సెక్రటరీ రేవ ఎం. కిరణ్ కుమార్, ట్రెజరర్ టి. జాన్ సుధాకర్ తదితరులు పాల్గొని ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ ను ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా సీనియర్ సేవకులు రేవ బి. జాషువా, వై. ఫౌలు, సిహెచ్ జాన్ రత్నం తదితరులు ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది సేవకులు, సేవకురాళ్ళు పాల్గొనగా సన్మాన గ్రహీత ఫాస్టర్ ఫిలిప్ డేవిడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యుల ఉదారత

## క్యాన్సర్ చికిత్స కోసం రూ 10వేల 700ల అందజేత

## బాధితుడు రంభ అప్పారావు కుటుంబీకుల్లో ఆనందం

వేపాడ (**అఖండ భూమి**)
మండల కేంద్రం వేపాడకు చెందిన గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ పేరుకు తగ్గట్టే సభ్యుల హృదయం కూడా బంగారవే అని చెప్పక తప్పదు.వేపాడ గ్రామంలోని ఎందరో బాధితులను అక్కున చేర్చుకుని లక్షలాది రూపాయలను అందించి అందరి మన్ననలను అందుకున్న సంగతి అందరికీ తెలిసిందే. తాజాగా గ్రామానికి చెందిన రంభ అప్పారావు అనే వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు సోమవారం అతనికి ఆపన్న హస్తం అందించారు. ట్రస్టు సభ్యులు తలో చెయ్యి వేసి రూ 10వేల 700లను పోగుచేసి బాధితుడు అప్పారావుకి అందజేశారు. ట్రస్టు సభ్యులు చేసిన ఉదార సాయం పట్ల బాధితుడి కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు.



# ఆషారాణికి ప్రశంసా పత్రం అందజేత

యర్రగొండపాలెం(**అఖండ భూమి**)
యర్రగొండపాలెం పట్టణానికి చెందిన రాచీటి ఆషారాణికి విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రూ.10 వేలు నగదుతో పాటు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. 2023-2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన మాదిగ విద్యార్థిని. విద్యార్థులను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని త్రిబుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన మాదిగ విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఆషారాణి పదో తరగతిలో 577 మార్కులు సాధించడంతో ఆమెకు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చేతులు మీదుగానే రూ. 10 వేలు నగదు, మెమెంటో,ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిబుస్ఈ నిర్వాహకులు, ఆషారాణి తల్లిదండ్రులు రాచీటి ప్రసాదరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# మనబడి మన భవిష్యత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

## స్టేట్ కో ఆర్డినేటర్ కె నాగేశ్వరరావు.





ఆలమూరు**(అఖండ భూమి)**

నిధులు ఉన్నచోట మనబడి మన భవిష్యత్తు(గత ప్రభుత్వంలో నాడు-నేడు) పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ ఆఫ్ మనబడి మన భవిష్యత్తు స్టేట్ కో ఆర్డినేటర్ కె. నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, కొత్తూరు సెంటర్ ఎంపీపీ పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నాడు నేడు పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లు పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు రిజిస్టర్లను, ఆయా పాఠశాలల్లో జరిగిన పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు తగిన సూచనలు చేసి వార్షిక పరీక్షల్లో మొదటి, రెండో స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10వేలు బహుమతిగా అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 పి శాలెం రాజు, రాంజీ, ప్రధానోపాధ్యాయులు అప్పాజీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కష్టం వస్తే అండగా ఉంటా.

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.



జి.మాడుగుల **(అఖండ భూమి)**

జి మాడుగుల మండలం తెలుగు దేశం పార్టీ మండల బాడీ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో మంగళ వరం నిర్వహించారు. ఈ సమావేశం మండల అధ్యక్షులు కొండలరావు అధ్యక్షులు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి హాజరయ్యారు. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

పాడేరు నియోజవర్గం ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను మీకు తోడుంటానని అన్నారు. నేను కులం,మతం ఎప్పుడు చూడనని పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలిపే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లలనే నా భావన తప్పిస్తే గ్రూప్ రాజకీయాలు నాకు అవసరం లేదు అన్నారు. ఏ కార్యకర్తకి కష్టం వచ్చిన నేను ఆదుకుంటానని పార్టీ అధినేత వరకు సమస్య తీసుకెళ్లి పరిష్కారం దిశలో ప్రయత్నిస్తానని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిచింది కావున పాడేరు నియోజకవర్గం లో ఐదు మండలాలను చెందిన అభివృద్ధికి నేను తోడు పడతానని తెలియ జేశారు. జి మాడుగుల మండల ఎంపీపీ వంతల కళ్యాణి కి సాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాటి బింబాబు,మండల ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణ్, జిల్లా సంస్కృత విభాగం సమీరెడ్డి నాగబ్బాయి, వంతల సర్పంచ్ గెమ్మెలి పద్మ, మాజీ ఎంపీటీసీ కారుకోలా రామకృష్ణ మాజీ సర్పంచ్ పాలసీ రామన్న దొర, మాజీ ఎంపీటీసీ కోటా లక్ష్మణ్ రావు రెడ్డి బాబు సీనియర్ నాయకులు రాజారావు మలం నాయుడు కోటారీ కొండబాబు రమణ మూర్తి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు

క్లస్టర్ ఇంచార్జ లు బూత్ ఇన్చార్జ లు తదితరులు పాల్గొన్నారు.

# 50 దేవాలయాలకు దీప దూప నైవేద్యాలు

## డివిడి ప్రసాద్ చేతులు మీదుగా పంపిణీ



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డివిడి ప్రసాద్ అన్నారు మంగళవారం మండలంలో గదభపాలెం గ్రామంలో రామాలయం వద్ద మంగళవారంఅర్చకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డివిడి ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు అలాగే గుడికి వెళ్లిన వారి గుణం బాగుంటుందని బడికి వెళ్లిన వారి బ్రతుకు బాగుంటుంది కావున గుడిని బడిని రక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు భావితరాల మనుగడకు దేవాలయం ఓ విజ్ఞాన కేంద్రం అని మన జీవన విధానంలో దేవాలయానికి ఓ ప్రత్యేక స్థానం ఉందని వాటినిపెద్దల నుండి అనుసరిస్తూ ఉన్నామన్నారు దేవుడిని నమ్మిన వారు ఎన్నడూ చెడిపోదని మనకు భక్తి ఉండాలి కానీ మూఢభక్తి ఉండకూడదు అని ప్రస్తుతం సమాజంలో కాలానుగుణంగా ప్రశాంతం పొందే ధర్మం కలిగి జీవించాలని అన్నారు వెనుకబడిన ప్రతి దేవాలయమును బాగు చేసుకోవాలని అన్నారు ధర్మం కొరకు దాతలకు కొరవలేదని మన పని మన చేద్దాం దాతలను దేవుడే చూపిస్తాడని ఆలయ అర్చకులు అందరూ కలిసి రావాలని పూజ సామాగ్రి అందించిన ప్రతి దాతకు ఆదివాసి గిరిజన అర్చకులు తరఫున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లి లావరాజు వనముల మల్లేశు ధర్మ దాన చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులుకంకిపాటి గిరిబాబు, దొచ్చురి కృష్ణంరాజు బిజెపి మహిళా మోర్చా సభ్యురాలుమచ్చల మంగ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి యాప్ టాప్ పెర్ఫార్మర్ గా ధూళిపూడి బాబి.





తాళ్ళరేవు **(అఖండ భూమి)**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన టిడిపి యాప్ ద్వారా ముమ్మిడివరం నియోజకవర్గంలో అత్యధిక మంది కి కంటెంట్ పంపిన 15 మందికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పంపించిన ప్రశంశాపత్రాలను ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు అందజేశారు.ఈ సందర్భంగా మొదటి 3 స్థానాల్లో నిలిచిన ధూళిపూడి సుబ్రహ్మణ్యం, ధూళిపూడి వెంకటరమణ(బాబి), ఉద్ధిశ వీరేశ్వరరావు లను ప్రత్యేకంగా అభినందించారు.

మన టీడీపీ యాప్ ద్వారా కంటెంట్ ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మర్ గా నిలిచినందుకు అభినందనలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో కూటమి సాధించిన చారిత్రాత్మకమైన విజయంలో మీవంటి క్రియాశీలక కార్యకర్తలదే కీలకపాత్ర అని గత ఐదేళ్ళలో మీరంతా పార్టీకి మీ-కుటుంబానికి మించిన ప్రాధాన్యం ఇచ్చి రాత్రనక-పగలనక పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువ వెళ్లినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి తెలుగు ప్రజలని ప్రపంచంలోనే ఉత్తమ స్థానంలో చూడడమే మన తెలుగుదేశం పార్టీ సంకల్పం అని ఈ సంకల్పానికి తోడుగా మీరందరూ నడిచి మన పార్టీని అన్ని వేళలా పరిరక్షించాలని మీ కృషిని ఇలాగే కొనసాగిస్తూ మన టీడీపీ యాప్ ను మరింతగా ప్రజలకు చేరువ చేయాలని మిమ్మల్ని కోరుతున్నానని ఆంధ్రప్రదేశ్ సంక్షేమాభివృద్ధి ప్రజలకు మంచి భవిష్యత్తు లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వం పై బురద చల్లే కార్యక్రమం కొనసాగుతూనే ఉంది కాబట్టి ఈ-అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో మీరు నిరంతరం కృషి చేయాల్సి ఉంటుందని మీ కష్టాన్ని ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకుంటుందని దానికి నిదర్శనమే ఈ లేఖ అని నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా తెలిపారు.

కారులో తరలిస్తున్న 153 కిలోల శ్రీ గంధం ముక్కలు స్వాధీనం

ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

కొయ్యూరు ఎస్సై రామకృష్ణ

కొయ్యూరు

ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్న శ్రీగంధం ముక్కలను దొడ్డవరం జంక్షన్లో స్వాధీనం స్వాధీనపరుచుకున్నామని ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలియజేశారు. వీటి వివరాలు ఇలా ఉన్నాయి కొయ్యూరు పోలీసులకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తోకలసి బూధ రాళ్ల రహదారి నుండి చీడి పాలెం వైపు వస్తున్న కారును తనిఖీ చేయగా ఐదుగురు వ్యక్తులతో కారు డిక్కీలో శ్రీ గంధం మొక్కలు ను అక్రమంగా తరలిస్తున్నానని గుర్తించామని తెలిపారు. అందులో ముగ్గురు వ్యక్తులు పాడేరు మండలం వంతాడపల్లి మోదపుట్టు గ్రామానికి చెందిన వారిని ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు అన్నారు మోతుపుట్టు గ్రామానికి చెందిన చదల అప్పలకొండ అనే వ్యక్తి పాడేరు పరిసర అటవీ ప్రాంతాల్లో శ్రీగంధం చెట్లు నరికి పొంతాడపల్లి గ్రామానికి చెందిన వణుకు అశోకు కొత్తూరు ఆనంద్ అనే వారు సహకారంతో హైదరాబాద్ కు చెందిన టోని, సుధీర్లకు శ్రీ గంధం ముక్కలు అమ్ముతుంటారు అన్నారు. అయితేపట్టుబడిన శ్రీ గంధం మొక్కలు 153 కేజీల ఉందని వాటి ధర 3,82, 500 ఉండగా ఐదుగురు ముద్దాలు మీద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ తెలియజేశారు





టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబును కలిసిన ఎస్సై పి చౌడయ్య

యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి చౌడయ్య మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా మండలంలో శాంతిభద్రతలపై వారు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖతో సహకరించాలని ఆయన కోరారు.




అమలాపురం ప్రెస్ క్లబ్ లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సమావేశం..

అమలాపురం

స్టేట్ వైడ్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో అమలా పురం పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సమావేశం అమలాపురం ప్రెస్ క్లబ్ నందు నిర్వహించారు రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో టౌన్ వైడ్ ప్రెసిడెంట్ మట్టపర్తి రాము గత మూడు సంవత్స రాలుగా ప్రెసిడెంట్ గా కొనసాగు తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అభిమానులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ యొక్క ఉత్సాహంతో ముందుకు దూసుకుపోతున్న యువకుడు రాముని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బాబ్జి మాట్లాడుతూ సెప్టెంబర్ 27వ తారీఖున దేవర చిత్రం విడుదల సందర్భంగా అమలా పురం పట్టణం అన్ని థియేటర్ల వద్ద భారీ డెకరేషన్ తో పలు సేవా కార్యక్రమాలు చేయాలని ఎన్టీఆర్ దేవర చిత్రం అఖండ విజయం సాధించాలని ప్రతి అభిమాని సంబరాలు జరుపు కోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ కొప్పనాతి వెంకటరాజు,లంకే రవి,ఓలేటి రాంబాబు,గెద్దాడ రాజ్ కుమార్,కుడుపూడి శ్రీనివాస్,నూటుకుర్తి శ్రీనివాస రావు,సిహెచ్ ముఖేష్,మిద్దే దుర్గాప్రసాద్,పాలమూరు సురేష్,లంకే డిఎస్పి (ఉప్పల గుప్తం మండల ప్రెసిడెంట్), అంగాని లక్ష్మణ్,చిలకలపూడి లక్ష్మణ్,కడలి బుల్లబ్బాయి, కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ కోమానపల్లి రాజు (దయ) తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబును కలిసిన ఎస్సై పి చౌడయ్య

యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి చౌడయ్య మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా మండలంలో శాంతిభద్రతలపై వారు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖతో సహకరించాలని ఆయన కోరారు.



# కంది పంట పరిశీలన........



గోర్లగుట్ట**(అఖండ భూమి)**

గోర్లగుట్ట గ్రామం లో అలా మద్ది రెడ్డి గారి పొలం లో కంది పంటను ధోన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ అశోక్ వర్ధన రెడ్డి గారు, అగ్రికల్చర్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రజ్ఞా పరిశీలించారు. కంది పంట లో ఇప్పుడు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు, సస్య రక్షణ చర్య లో భాగంగా ఒక ఎకరాకు అర లీటర్ ప్రోఫినోఫోస్ మరియు అర లీటర్ వేప నూనె పిచికారి చేసుకోవాలి, దీనివల్ల వైరస్ ను వ్యాప్తి చేసే నల్లి ని అరికట్ట వచ్చు .

# ప్రారంభోత్సవం కొరకై ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల




(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**
నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ నందు నూతనంగా నిర్మింపబడిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆయుష్) ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనం నిర్మాణ పనులను పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం కొరకై ఎదురుచూపులు చూస్తోంది. ఇక్కడ భవనం సేవలు కాస్త అందుబాటులోకి వినియోగంలోకి వస్తే గనుక ఇంతవరకు ఏరియా ఆసుపత్రిలో దొరికే వైద్య సేవలతో పాటు ఆయుర్వేదఆరోగ్య వైద్య సేవలు కూడా ప్రజలకు అందుబాటులో లభ్యమవుతాయని సర్వత్ర ప్రజలు ఆశిస్తున్నారు.

# వైభవంగా బాలకృష్ణుని ఉయ్యాల ఉత్సవం

ఇచ్ఛాపురం **(అఖండ భూమి)**



శ్రావణమాసంలో అష్టమి నాడు రోహిణి నక్షత్రాన జన్మించిన శ్రీకృష్ణునికి మంగళవారం ఉయ్యాల ఉత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. వజ్రపు రమణమూర్తి దంపతులు తమ నివాసం వద్ద ఈ వేడుకలను అత్యంత కన్నుల పండుగ నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం వీధిలో బాలకృష్ణునికి ఉయ్యాల ఉత్సవాన్ని జరిపారు. స్థానిక మహిళలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై భక్తిశ్రద్ధలతో ఉయ్యాల ఊపుతూ ఆనంద డోలికల్లో తెలియాడారు. బాలకృష్ణుని అలంకరణలో పలువురు చిన్నారులు ఈ ఉత్సవంలో సందడి చేశారు. ఈ ఉత్సవానికి హాజరైన మహిళలకు దంపతులు పసుపు కుంకుమలను,పండ్లు, కానుకులను అందించారు.

# ఎమ్మార్వో,ఎంపీడీవోలకు ఎంపీపీ శుభాకాంక్షలు



ఇచ్ఛాపురం **(అఖండ భూమి)**

ఇటీవలే నూతనంగా విధుల్లో చేరిన ఇచ్ఛాపురం మండలం ఎంపీడీవో, తహసిల్దార్ కు ఎంపీపీ బోర పుష్ప ఆధ్వర్యంలో వైసీపీ నేతలు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎంపీడీవో ఎం ఈశ్వరరావుకు, తహసిల్దార్ ఎన్ వెంకట్రావుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు

# వృద్ధుడిపై కక్ష సాధింపు దారుణ హత్య

## 17 పోట్లు పొడిచి పొడిచి కిరాతకం

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**



ఆస్తి వాటాల కారణాలతో (70 )ఏళ్ల వృద్ధుడిని నెత్తుటి మరకలతో ప్రాణం తీసేలా చేసి శవంగా మార్చాయి. మాకవరపాలెం మండలం తాటిపాడు గ్రామానికి చెందిన గని శెట్టి జోగి నాయుడు (75) కుటుంబ ఆస్తి తగాదాల విషయంగా దారుణ హత్యకు గురవ్వడం జరిగింది. వివరాల్లోకివెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటల సమయంలోమృతుడు జోగినాయుడు, దొరబాబు ల మధ్య ఆస్తి తగాదాల విషయమై వివాదం జరిగినట్లుగా దీంతో దొరబాబు జోగి నాయుడు ని ఈటె తో 17 పోట్లు పొడిచి పొడిచి హత్యకు కారకుడైనట్లుగా తెలిపారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లుగా తెలియజేశారు. సీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నట్లుగా తెలపడం జరిగింది. అయితే మృతుడు జోగి నాయుడు ఇటువంటి దారుణ హత్యకు గురికావడం పట్ల సంబంధిత కుటుంబీకులు బాధాతప్త హృదయంతో కనిపిస్తున్నారు. అయితే ఇంత కిరాతకంగా వయసులో పెద్దవాడు అని కూడా చూడకుండా జోగి నాయుడు ఇంత దారుణంగా హత్యకు గురై చనిపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడు జోగినాయుడు అన్న కొడుకు అయిన దొరబాబు ఆస్తి పంపకాల విషయమై తన వాటా తనకు ఇవ్వలేదని కక్ష సాధింపుగా ఈ దారుణ హత్య ఘాతుకానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు సైతం పేర్కొంటున్నారు.

# ఎంపీపీ యూపీ పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**






స్థానికంగా నర్సీపట్నం మూడో వార్డులో గల ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల నందు నిర్వహించిన ఈ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు %జూ%. బెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహణగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులతో రాధాకృష్ణ వేషధారణ అందరిని ఆకట్టుకునేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో కృష్ణుడిరాధా వయసుధారణ, గోపికల వేషధారణ డాన్స్ ప్రదర్శనలు వంటివి కార్యక్రమంగా చేశారన్నారు. పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు సైతం సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఇందులో భాగంగానే పిల్లలు తల్లిదండ్రులు పిల్లల వేషధారణ విషయంగా తమ ఇంటి వద్దనే పిల్లలను వేషధారణ ముస్తాబు చేయించి స్కూలుకు తీసుకువచ్చారని అన్నారు. అంతేకాకుండా తమ పిల్లల ప్రదర్శనలు చూసి మురిసిపోయారన్నారు. కృష్ణుని అలంకరణలో తలపై నెమలి పించం, చేతిని మురళీలఉంచి కృష్ణ రాధా గోపికల వేషధారణ ప్రదర్శనలు జరిపినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ విద్యార్థులు సంస్కృతిని గౌరవిస్తూ భక్తి మార్గంలో నడవడం అలవర్చుకోవాలని పిల్లలకు ఉపాధ్యాయులు సూచించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొనట్లుగా తెలియజేయడం జరిగింది.

# మెగా మెడికల్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ.....



## పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భం గా

అమలాపురం **(అఖండ భూమి)**



జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భం గా నల్లా ఇంద్రాణి మెమోరియ ల్ సౌజన్యంతో జిఎస్ఎల్ హాస్పిటల్ రాజమండ్రి వారిచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహి స్తున్నట్లు జనసేన నాయకులు నల్లా శ్రీధర్ తెలిపారు.ఈ సంద ర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో పలువురు జనసేన నేతలుపోస్టర్నుఆవిష్కరించారు గత సంవత్సరం లానే భారీ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఆగస్ట్ 31, సెప్టెం బర్ 1 వ తేదీలలో,ముస్లిం శాధి ఖానా,అమలాపురం టౌన్ బ్యాంక్ ఎదురుగా, నల్లవంతెన రోడ్, అమలాపురం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.దీనికి సంబంధించిన పోస్టర్ ని ఈమెగా మెడికల్ క్యాంపును నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన ప్రతి ఒక్కరూవినియోగించుకోవాల ని నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ కౌన్సిలర్స్,వీర మహిళలు, అత్యధికసంఖ్యలలోఅమలాపురం నియోజకవర్గ నాయకులు జనసైనికులు పాల్గున్నారు.

# నందీశ్వర స్వామికి విశేష పూజ.....

శ్రీశైలం **(అఖండ భూమి)**




లోక కళ్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయ ప్రాంగణంలో నందీశ్వర స్వామి (శనగల బసవన్నకు )కి విశేష పూజలు నిర్వహించారు.

ప్రతి మంగళవారము మరియు త్రయోదశి రోజున దేవస్థానం సేవగా, ఈ కైకర్యం జరిపించబడుతుంది. ప్రదోష కాలము అనగా సాయం సంధ్యా సమయంలో ఈ విశేష పూజలు నిర్వహించబడతారు. ఈ విశేష అర్చనలో ముందుగా లోక క్షేమం కొరకు దేశం శాంతి సౌభాగ్యాలతో ఉండాలని, వకృతి వైపరీత్యాలు సంభవించకుండా సరైన కాలంలో వర్షాలు కురవాలని, పంటలు పండాలని పాడి సమృద్ధిగా ఉండాలని, జనులు ఆయుఆరోగ్యాలు కలిగి అకాల మరణాలు సంభవించకుండా,దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు జరగకుండా, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చక స్వాములు వేద పండితులు సంకల్పం చెప్పబడింది.

అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించేందుకు గణపతిని స్వామివారికి పూజ చేసి, ఆ తర్వాత నందీశ్వర స్వామికి శాస్త్రత్తంగా పంచామృతాలతో, పలోదకాలతో, హరిదోద్వాకం, కుంకుమోదకం, గందోదకం బస్మోదకం, రుద్రోదోకం పుష్పదోకం, సువర్ణదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు.

నందీశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభ సూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్రోప్తంగా ఈ అభిషేకం తర్వాత నందీశ్వర స్వామికి నూతన వస్త్ర దర్పణం విశేష పుష్ప అర్చనలను, నానబెట్టిన శనగలను నందీశ్వర స్వామికి సమర్పించబడింది. చివరిసారిగా నందీశ్వర స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# అక్రమంగా తరలిస్తున్న లారి పట్టివేత

బాపట్ల క్రైమ్ బ్యూరో
**(అఖండ భూమి)**



బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం లోని రాంబోట్లవారిపాలెం నుండీ చందొలు వైపు బూసక మట్టి లోడు తో అక్రమంగా తరలిస్తున్న టర్బో లారీ వాహనాన్ని రెడ్డిపాలెం హైవేపై వాహన తనిఖీ నిర్వహిస్తున్న చందోలు ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని అక్రమంగా బుశక రవాణా చేస్తున్న సదరు వాహనాన్ని మైనింగ్ జియాలజీ శాఖకు తగు చర్య నిమిత్తం పంపడమైనది. అనధికారంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# చొప్పెల్ల గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామివారి ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక.

ఆలమూరు **(అఖండ భూమి)**



జగద్గురువు శ్రీకృష్ణుడంటే అందరికీ ఇష్టమే. యుద్ధక్షేత్రాన వ్యూహకర్తగా, కుటుంబ పాలనలో అనురాగాల మూటగా నిత్యనవ్వుల వాడు శ్రీకృష్ణుడు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన పాడి పంటల పల్లెలు తేజోమయమై విలసిల్లాయి. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామం మెయిన్ రోడ్ లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామివారి ఆలయంలో రోహిణి నక్షత్ర ప్రకారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక మంగళవారం అత్యంత ఘనంగా జరిగినది. ఆలయానికి ప్రస్తుత వంతుదారులైన అర్చకులు ఏడిద సూర్యగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారిని పూలతో విశేషంగా అలంకరించి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ముందుగా గ్రామంలో ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం జరిపించారు. అలాగే భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు భక్తులకు ఆశీర్వచనం అందించారు. ఉట్టికొట్టే కార్యక్రమం అత్యంతం ఆనందోత్సవాల మధ్య ఎంతో వైభవంగా జరిగినది. అనంతరం అర్చక స్వాములు భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పైడికొండల వారి వీధిలో అంగరంగ వైభవంగా జరిగిన ఉట్టి సంబరం.





యానం (అఖండ భూమి) కృష్ణాష్టమి పురస్కరించుకొని యానం పైడికొండల వారి వీధిలో మంగళవారం పులవర్తి శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి సంబరం అంగరంగ వైభవముగా జరిగింది. ఈ సందర్భంగా పులవర్తి శీను మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో అత్యంత ప్రధానమైంది ఉట్టి కొట్టే సంబరం అని ఈ-సంబరంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారని, మట్టికుండలో పెరుగు- పాలు పెట్టి దానిని ఉట్టిలో పెట్టి ఆ తర్వాత పొడవైన తాడుతో కట్టి క్రిందకి-పైకి లాగుతూ ఉంటే ఆ-ఉట్టిని పగలగొట్టడానికికి వేరొకరు ప్రయత్నం చేస్తుంటారని ఈ-ఉట్టి సంబరం అందరిలోనూ ఆనందాన్ని నింపుతుందని శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురి ఇళ్లలోకి ప్రవేశించి పాలు-పెరుగును దొంగతనం చేసేవాడు అయితే ఆ రోజుల్లో బుల్లి కృష్ణుడి ఆగడాల నుంచి తప్పించుకోవడానికి చాలా మంది తమ పాలు-పెరుగు ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టేవాళ్లు అయితే కృష్ణుడు చాలా చిలిపిగా తన స్నేహితులను ఒంగోబెట్టి వాళ్లపైకి ఎక్కి ఉట్టిలోని పాలు-పెరుగును దొంగతనం చేసి తినేవాడు ఆనాటి కృష్ణుడి గురించి పలువురికి చాటిచెప్పేందుకు ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరి గురించి తెలియజేసేందుకు కృష్ణుడి జన్మదినమైన రోజు ఉట్లు ఏర్పాటు చేసి వాటిని పగలకొట్టి భక్తులు సంతోషించారని ఈ సందర్భంగా పులవర్తి శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ లాయర్ మాజేటి నటరాజన్ టుంబ సభ్యులు, సలాది సత్య కృష్ణ,బెజవాడ రాజబాబు,బెజవాడ కన్నా,ధూళిపూడి మధు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్ర స్వామికి విశేష పూజలు.......



శ్రీశైలం (అఖండ భూమి) లోక కళ్యాణం కోసం మంగళవారం సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్ర స్వామి వారికి విశేష పూజలను నిర్వహిస్తుంది. ఆలయ ప్రాంగణంలోని మల్లికార్జున స్వామి వారి ఆలయానికి ఉత్తర భాగంలో మల్లికా గుండానికి పక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలాముకుటంతో పది చేతులతో విశిష్ట రూపంలో దర్శనమిస్తాడు శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అగోర వీరభద్ర మూర్తి అని పేరు కూడా ఉంది స్వామివారికి దక్ష ప్రజాపతి కనిపిస్తాడు ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది కాగా ప్రదోషకాలంలో విశేషాకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తుంది. ఈ పూజ వలన లోకశాంతి,దుర్భిక్ష నివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది.తర్వాత వీరభద్ర స్వామికి పంచామృతాలతోనూ, పలు రకాల ఫలోదకాలతోనూ, గందోదకం, భష్మోదకం, పుష్మోదకం,బిల్వోదకం, హరిద్రోదకం తోను మరియు మల్లికా గుండంలోని శుద్ధ జలంతో విశేషాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తర్వాత విశేషంగా స్వామి వారికి పుష్పార్చనను జరిపించబడుతుందని కార్యనిర్వాహన అధికారి వారు తెలిపారు.

## బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో కార్టన్ సర్చ్

### బెల్లంపల్లి లో పెద్ద సమస్య గంజాయి

### ఏ సి పీ రవికుమార్





బెల్లంపల్లి (అఖండ భూమి) :బెల్లంపల్లి పట్టణంలోని 20,21,22 వార్డులలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో ఉదయం 5.30 నిమిషాలకు కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ...

ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బెల్లంపల్లిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిగా ఉంచేందుకు దొంగతనాలు దోపిడీలకు తావు లేకుండా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను బస్తి లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పట్టణ పోలీసులు ప్రజలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఇప్పుడు బెల్లంపల్లి లో ఉన్న పెద్ద సమస్య గంజాయి అని ఇప్పటివరకు పోలీసులకు సవాల్ గా మారిన ఒకే ఒక సమస్య గంజాయి నిర్మూలన అన్నారు. ఈ యొక్క గంజాయి నిర్మలన కు ప్రత్యేకంగా నార్కోటిక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ ను పిలిపించి అనుమానితుల వ్యక్తుల ఇళ్లలో కూడా సోదాలు జరిపించడం జరిగిందని తెలిపారు. ఈ కాటన్ సర్చ్ లో 45 ద్విచక్ర వాహనాలు ఒక ఆటోను పోలీసులు స్వాధీనపరిచుకున్నట్టు ఏసిపి రవికుమార్ తెలిపారు. సరైన ధృవపత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ వారు సిఐ లు దేవయ్య,అఫ్జలుద్దీన్.ఎస్సైలు పోలీసు సిబ్బందితదితరులు పాల్గొన్నారు...

## డబుల్ బెడ్ రూంల కాలనీలో బోరు వేయించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి) కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి డబుల్ బెడ్ రూమ్ కమ్యూనిటీలో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం మంచినీటి సౌకర్యార్థం బోర్ వేయించారు.డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు నీటి సమస్యను ఆమె దృష్టికి తీసుకురావడం వల్ల డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నీటి సమస్యను తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కొట్టి బోర్ వేయించడం జరిగింది..అనంతరం మున్సిపల్ చైర్మన్ చెట్లు నాటారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని కాపాడిన వారమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. త్వరలోనే పై అధికారులతో చర్చించి ఇండ్ల పట్టాలు వచ్చేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, పంపరి లత శ్రీనివాస్, వనిత రామ్మోహన్, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా కాంగ్రెస్ నాయకులు



మణుగూరు, (అఖండ భూమి) మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మణుగూరులో మహిళా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,మణుగూరు మండల అధ్యక్షులు కూరపాటి సౌజన్య, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు గోనె రేణుక పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలి

### జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలువాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ ఆదర్శ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను చదవాలని సూచించారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాఠశాలలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదాశివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎం ఈ ఓ యోసేఫ్, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు భానుమతి,రాజశేఖర్, లింగమయ్య పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా

### - తహసిల్దార్ వివేక్ కు వినతి పత్రం అందజేత




పాల్వంచ, (అఖండ భూమి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని,ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు కొత్త రుణాలు ఇవ్వాలని మంగళవారం పాల్వంచ పట్టణ కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్,న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు,జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడడం జరిగింది.ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి కుంజా బూద్ర, అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద,నాయకులు మంకెన వెంకటేశ్వర్లు,ఎర్ణం శ్రీనివాస్, రాఘవులు, ఆరెంపుల రాజేష్, రమేష్,గోపి,బీమా,రూప్ సింగ్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా కు, ఎన్ హెచ్ ఆర్ సి,మద్దతు

### జిల్లా లో హైడ్రా కొనసాగాలని కలెక్టర్ కు వినతిపత్రం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని కొనసాగాలని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాలో కూడా కొనసాగించాలని కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ హైడ్రాకు మద్దతు తెలుపుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం హైదరాబాద్ తో పాటు జిల్లా లో కూడా నిర్వహించాలని అక్రమ కట్టడాల కూల్చివేత పై జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ గతంలో జిల్లాలో అక్రమ కబ్జాలు అక్రమ కట్టడాలు ఎన్నో ఉన్నాయని వాటిపైన కూడా జిల్లాలో హైడ్రా కార్యక్రమం నిర్వహించి అక్రమాలను కట్టడాల పై చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు మేలు చేసే విధంగా చేయాలని కోరారు. యధావిధిగా ప్రతి జిల్లాలో కూడా హైడ్రా కార్యక్రమం నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మైపాల్, జనరల్ సెక్రటరీ విజయభాస్కర్ రావు, నర్సింలు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షులు రవీందర్, శ్రీకాంత్,సందీప్, భరత్, రాజా గౌడ్, సాయికుమార్, బాల నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## బామ్ సెఫ్ 11 వ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయండి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి) బివిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో బామ్ సెఫ్ 11 వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను మంగళవారం విడుదల చేయించారు.ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతు సెప్టెంబర్ 1న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బామ్ సెఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో కరపత్రలను విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో ఈవీఎం లను రద్దు చేయాలనీ కొన్ని సంవత్సరాలుగా బామ్ సెఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామన్నారు. ఈవీఎం హ్యాకింగ్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయని నిరూపించారు. అందుకే ఈవీఎం లను రద్దు చేయాలని,ఓబీసీల కులాదారిత జన గణన వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేయడం ఆపాలని జాతీయ విద్యా విధానం 2020 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు.ఈ మహాసభలను విజయవంతం చేయాలనీ కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల బివియం బాధ్యులు శివ కుమార్, శ్రవణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగు విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించాలి




### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

సూర్యాపేట, (అఖండ భూమి) మలేరియా, డెంగు,అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టణ ప్రజలను కాపాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. మంగళవారం సిపిఐ పార్టీ ఆఫీస్ కామ్రేడ్ ధర్మాభిక్షం భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని వార్డులలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని వార్డులలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా పట్టణ ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు, నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, ఎస్.కె పాషా, నాయకులు గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

# రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల వివరాలను సేకరించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

రుణమాఫీ కాని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సదాశివనగర్ రైతు వేదికలో మంగళవారం రుణమాఫీ రాని రైతుల వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్‌ను




ఆదేశించారు. రేషన్ కార్డు లేని రైతుల వివరాలు యాప్ వచ్చిన తర్వాత నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఏఈఓ కవిత, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో అన్నదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నదాతలుగా చిలువేరు లత, రాజశేఖర్, దంపతులు ముందుకు రావడం జరిగిందని



వారికి పరంజ్యోతి మానవ సేవా సమితి తరపున అభినందనలు తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ అన్నదాన కార్యక్రమానికి 350 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. అన్నదానం చేయాలనుకున్న జిల్లా కల్కి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ఎమ్మెల్యేమదన్ మోహన్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లి8 మండలాల 303 మంది లబ్దిదారులకు సుమారు 2కోట్ల పై చిలుకు రూపాయల ఈఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేయడం జరిగింది.లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి కామారెడ్డి కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ ఆదర్శ పాఠశాలలోవిద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో ఉండడానికి ప్రయత్నించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవన్ అన్నారు మంగళవారం సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు సందర్భంగా ఇంటర్మీడియట్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను లక్ష్యాలతో చదవాలని



సూచించారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాఠశాలలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రాజేందర్, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎం ఈ ఓ యోసేఫ్ అధ్యాపకులు భానుమతి,రాజశేఖర్, లింగమయ్యలు పాల్గొన్నారు

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ.

మంగపేట, **(అఖండ భూమి)**

ఏటూరునాగారం మండలం ఇంచార్జి,ఎంపెల్లి రాజు,తన తో పాటు గణేష్ సర్వేషం ఇటీవలే కురిసిన వర్షాలకు మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన జాగటి సతీష్ ఇల్లు పూర్తిగా నేలమట్టం అయింది, తన దగ్గర ఉన్న వస్తువులు, జీవనఉపాధి కోసం నడుపుతున్న ఆటో సైతం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ విషయం తెలుసుకున్న భూక్య జంపన్న తన ట్రస్ట్ సభ్యులను పంపించి నిత్య అవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పాల్గొన్నారు



# అమృత మహోత్సవం లో భాగంగా 90 లక్షల రూపాయల పనులు ప్రారంభించాలి




**మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలి**

**శుభ్రత విషయంలో చర్యలు పాటించాలి**

**అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలి**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం మున్సిపల్ మరియు ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో మధ్యాహ్నము పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ, జాతీయ రహదారి అధికారులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ అమృత మహోత్సవం లో భాగంగా 90 లక్షల రూపాయల పనులు ప్రారంభించాలనీ అవసరం అయితే ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి గౌరవ ముఖ్య మంత్రిని ఆహ్వానిస్తానని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించే లక్ష్యంగా రెండు కోట్ల 50 లక్షల వ్యయంతో కొనసాగుతున్న పనులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.

శానిటరీ అధికారులు శుభ్రత విషయంలో చర్యలు పాటించాలనీ అన్నారు. వర్షా కాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలనీ అన్నారు. ముఖ్యంగా డెంగ్యూ లాంటి వ్యాధి విషయంలో ప్రజలకు అవగాహన చేపట్టాలని అన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.





ములుగు **(అఖండ భూమి)**

ములుగు జిల్లా పర్యటన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రామప్ప దేవాలయానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు , భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు.రామప్ప ఆలయ ప్రాంగణం లో పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు.రాష్ట్ర గవర్నర్ దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర గవర్నర్ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు గవర్నర్ ను పట్టు వస్త్రాల తో సత్కరించి , ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్య పాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ ను కలిసిన, కవులు, రచయితలు,కళాకారులు.

ములుగు నియోజకవర్గం, **(అఖండ భూమి)**

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ,జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలు (ప్రొఫెసర్ పాండురంగారావు) ఇన్ టాక్ , డాక్టర్ రాచర్ల గణపతి, (రచయిత) డాక్టర్ అంబటి శ్రీజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, చల్ల మౌనిక, (రెజ్లింగ్ క్రీడాకారిని,) పి రజిత, (జిమ్నాస్టిక్,) పాలడుగు వెంకటేశ్వరరావు, (వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్) కాజంపురం దామోదర్, (ఎన్విరాన్మెంట్ సైన్సిస్ట్) కొమరం ప్రభాకర్, (సోషల్ వర్కర్) నేషనల్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, డాక్టర్ కొండల రామయ్య, (మ్యాథమెటిక్స్ టీచర్) తదితరులతో పరిచయ కార్యక్రమం, చర్చగోష్టి వారితో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి




అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రమణ, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాయుద్ధ నౌక గద్దర్ గాన స్మరణను విజయవంతం చేయాలి

## సూర్యాపేటలో ఏర్పాట్లను పరిశిలించిన ఏపూరి సోమన్న బృందం

సూర్యాపేట, **(అఖండ భూమి)**

తిరుగుబాటుకు సంకేతం, వసంత మేఘ గర్జన, సాంస్కృతిక సేనాధిపతి ప్రజా యుద్దనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏపూరి పౌండేషన్ ఆధ్వర్యంలో నేడు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శుఃభమస్తు ఫంక్షన్హాల్లో నిర్వహించే గద్దర్ గాన స్మరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్హాలో గద్దర్ గాన స్మరణ ఏర్పాట్లను పరిశీలించి కళాకారులతో కలసి ఆడి పాడి మాట్లాడారు. పాటంటే ఎలా ఉంటుందో చెప్పి ప్రజా ఉద్యమాలు ఎలా ఉంటాయో చెప్పి అందరి గొంతై వినిపించి వారి హక్కుల కోసం కొట్లాడి పంచశీల జెండా చేతబట్టి తన ఆట పాటతో గద్దర్ ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయే క్రమంలోనే సూర్యాపేటలో ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గద్దర్ గానస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో ఎంఎల్ పార్టీ, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు భాగస్వాములై పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టూరీజం కార్పోరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రె డ్డి, ప్రముఖ వాగ్గేయకారులు పసునూరి రవిందర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. నేడు గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది కళాకారులతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్



విగ్రహం వద్ద నుంచి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, కళాకారుల ఆట పాటతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గద్దర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నవలె ఉపేందర్, అనంతుల మధు, బారీ అశోక్, విజయ్లతో పాటు కళాకారులు శ్రీను, రమేష్, నాగరాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.